

కల్వర్టు పనులకు శంకుస్థాపన

విశాలాంధ్ర - ఆమదాలవలస : పురపాలక సంఘ పరిధి 15వ వార్డు కొత్తకోట వారి వీధిలో కల్వర్టు పనుల నిర్మాణంతో పాటు సిమెంట్ కాలువల నిర్మాణ పనులకు టీడీపీ నాయకులు మాజీ చైర్పర్సన్ తమ్మినేని గీత, మొదల వలస రమేష్‌లు శంకుస్థాపన చేశారు. బుధవారం 15 ఆర్థిక సంఘం నిధులు 1,80,000తో పనులు చేపట్టేందుకు శంకుస్థాపన జరిగింది. పనులు యుద్ధ ప్రాతిపదికన జరిపించే విధంగా చర్యలు చేపట్టారు. ఎమ్మెల్యే కార్యాలయం ప్రతి నిధి పివివి కే.రాజు, టీడీపీ పార్టీ నాయకులు సంపద రావు మురళీధర్ రావు ఇంచార్జ్ కమిషనర్ ఏపీఎస్ జాన్సన్ కార్యకర్తలు అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

పి4తో వెనుకబడిన కుటుంబాలకు చేయూత : జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

విశాలాంధ్ర - శ్రీకాకుళం : రాష్ట్రంలోని అత్యంత వెనుకబడిన 20శాతం కుటుంబాలకు చేయూతనిచ్చి, వారిని ప్రోత్సహించి ప్రగతి పథం వైపు నడిపించడానికి 'ప్రభుత్వ, ప్రైవేట్ ప్రజల భాగస్వామ్యం' (పి4) అనే వినూత్న కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రారంభించిందని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బుధవారం సాయంత్రం పి4 కార్యక్రమంపై జరిగిన అభిప్రాయ సేకరణ సమావేశంలో ఆయన మాట్లాడారు. "ఈ కార్యక్రమం ద్వారా ప్రవాస ఆంధ్రుల సంపన్న కుటుంబాలను భాగస్వాములను చేసి, వారి సహకారంతో వెనుకబడిన కుటుంబాలను ఆదుకుంటామన్నారు. ఇది కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాదనీ, వారికి తగిన మార్గదర్శకత్వం, ఉపాధి అవకాశాలు కల్పించి దీర్ఘకాలికంగా వారిని అభివృద్ధి చేస్తామన్నారు. పి4 కార్యక్రమంలో ప్రభుత్వం సమన్వయకర్తగా వ్యవహరిస్తుందనీ, సమాజంలోని కుటుంబాలు ఒకరికొకరు సహాయం చేసుకునేలా ప్రోత్స హిస్తుందన్నారు. తద్వారా స్వయం-నిర్వహణ కలిగిన వ్యవస్థను నిర్మించి, ప్రజల నిజమైన అవసరాలను తీర్చడానికి కృషి చేస్తా మన్నారు. ఈ కార్యక్రమం ద్వారా భాగస్వామ్యాలను బలోపేతం చేసి, స్పష్టమైన ఫలితాలు సాధిస్తామని, 'స్వర్ణ ఆంధ్రఏ2047' దార్శనికతను సాకారం చేసుకోవడానికి ప్రభుత్వం అన్ని వర్గాల సహకారాన్ని కోరుతోందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని వివిధ రంగాల ప్రముఖులు ఈ సమావేశానికి హాజరై తమ విలువైన అభిప్రాయాలు, సూచనలు, సలహాలు అందించారు. ఈ కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ లోని పేద ప్రజల జీవితాల్లో గణనీయమైన మార్పు తీసుకు రావడానికి సహాయపడుతుందని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, సీపీఓ ప్రసన్న లక్ష్మీ, వివిధ శాఖల అధికారులు, పలు పరిశ్రమల నుంచి ప్రతినిధులు కృష్ణయ్య , కెవిఎస్ సురేష్ శేషగిరిరావు, రాజేష్, రమేష్, విజయ్, రాకేష్, జగ్మల్, దిలీప్‌సింగ్, వివిధ రంగాల నుంచి పీ.జగన్మోహన్ రావు, బాడాన దేవభూషణ్, పడాల భూదేవి, కొమ్ము రమణమూర్తి, క్లాసిక్ కంప్యూటర్స్ తారక, తదితరులు పాల్గొన్నారు.

గేట్‌లో కవిటి విద్యార్థి సాయి తనూజా ప్రతిభ

విశాలాంధ్ర - కవిటీ : గేట్ ఫలితాల్లో కవిటి మండలం ఎర్ర గోవింద పుట్టుగ గ్రామానికి చెందిన బల్ల సాయితనూజా అల్ ఇండియా 396 వ ర్యాంక్ సాధి ంచింది. ఈ మేరకు బుధవారం విడుదలైన ఆల్ ఇండియా గేట్ ఫలితాల్లో ప్రముఖ సీనియర్ పాత్రికేయుడు బల్ల జానకిరావు కుమార్తె బల్ల సాయితనూజా గేట్ ఫలితాలలో ఆల్ ఇండియా లెవెల్ లో 396 వ ర్యాంక్ సాధించి ప్రతిభ చాటింది. పదో తరగతి వరకు సాయి తనూజా సోంపేట పట్టణంలో మహర్షి విద్యానికేతన్ లో చదువుకొని ఇంటర్మీడియట్ విశాఖ పట్నంలో గల శ్రీ చైతన్య విద్యాసంస్థల్లో పూర్తి చేసుకుని బీటెక్‌లో గుంటూరు నాగార్జున యూని వర్సిటీలో 2022 విద్యా సంవత్సరంలో పూర్తిచేసి హైదరాబాద్ ఎస్ కోచింగ్ సెంటర్‌లో కోచింగ్ తీసుకుని గేట్ ఈఈఈ ఆల్ ఇండియా ర్యాంక్ 396 (1000మార్కులకు 702మార్కులు) సాధించింది. సాయి తనూజా తల్లిదండ్రులు బల్ల జానకిరావు జయమ్మ దంపతులతో పాటుగా కుటుంబ సభ్యులు, గ్రామస్తులు విద్యార్థిని సాయి తనూజాకు అభినందించారు.

300 మందికి కంటి పరీక్షలు నిర్వహించిన జెమ్స్ ఆసుపత్రి

విశాలాంధ్ర - నరసన్నపేట : స్థానిక చిత్రివీధి ఎదురుగా ఉన్న చిన్మయ సుగుణంలో చిన్మయ మిషన్ వ్యవస్థాపకులు, స్వామి పరాత్మనంద సరస్వతి ఆధ్వర్యంలో ఎస్.వి.సి.టి (స్వామి బాబు, వజ్రమ్మ ఛారిటబుల్ ట్రస్ట్) నేతృత్వంలో బుధవారం ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. రాగోలు జెమ్స్ ఆసుపత్రి సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఈ కంటి వైద్య శిబిరంలో సుమారు 300మందికి పైగా తమ కళ్ళను పరీక్షించుకున్నారు. వారందరికీ ఉచితంగా మందు పంపిణీ చేశారు. వీరిలో సుమారు 100మంది రోగులకు ఉచితంగా కంటి చికిత్సలు చేసేందుకు రాగోలు తీసుకువెళ్ళారు. అలాగే మోక్ష బ్లడ్ బ్యాంక్ సౌజన్యంతో బ్లడ్ డొనేషన్ క్యాంపు నిర్వహించగా, కొంతమంది ఉచితంగా తమ రక్తాన్ని బ్లడ్ బ్యాంక్‌కు దానం చేశారు. ఈ కార్యక్రమంలో ది నేషనల్ కన్స్యూమర్ ఆఫీసర్, పి.ఉమా, ఎస్.వి.సి.టి ప్రతినిధులు, రమేష్, కాంతా రావు, జెమ్స్ ఆసుపత్రి వైద్యులు, టెక్నీషియన్లు, స్థానికులు, వారణాశి సంతోషికుమారి, ధనలక్ష్మీ, ముచ్చేటి సుధాకర్, తంగుడు శ్రీధర్, పూణ్ణ రంగనాథ్, జామి రామచంద్రరావు పాల్గొన్నారు.

న్యాయం చేయాలంటూ డీఎస్పీకి వినతి

విశాలాంధ్ర - టెక్కలి : సంతబొమ్మాళి మండలం గెద్దలపాడు కేంద్రంలో ఆశా కార్యకర్తగా విధులు నిర్వహిస్తున్న తనను గ్రామం నుంచి బహిష్క రించారంటూ, తమకు న్యాయం చేయాలంటూ డియస్‌ఆర్ వియస్ యన్ మూర్తిని కలిసి బుధవారం ఆశా కార్యకర్త చంద్రమ్మ వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2014 నుంచి ఆశా కార్యకర్తగా విధులు నిర్వహిస్తూ సేవలు అందిస్తున్నానని, నన్ను తొలగించి రెండు లక్షలు వేలంపాట నిర్వహించడంతో పాటు 8 నెలలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. ఈనెల 17 నుంచి విధులకు హాజరు కావద్దంటూ గ్రామ పెద్దలు హుకుం జారీ చేశారన్నారు. గ్రామంలో ఎవ్వరూ సహకరించకూడదంటూ దండోరా వేయించి కుటుంబాన్ని గ్రామం నుంచి వెల వేశారన్నారు. గ్రామంలో ఎవరు ఎటువంటి సహాయం అందించకూడదని, ఆశా కార్యకర్తగా ఆమె ఇచ్చిన మందులు తీసుకోకూడదు అంటూ ఆదేశించారని డిఎస్పీకి వివరించారు. గ్రామ బహిష్కరణకు ఆదేశించిన వారిపై చర్యలు తీసుకోవాలని, తమకు భద్రత కల్పించాలని ఈ సందర్భంగా డిఎస్పీని చంద్రమ్మ కోరారు. డీఎస్పీ మాట్లాడుతూ దీనిపై విచారణ చేయవడతామని తమకు న్యాయం జరిగేలా చూస్తామని ఆశ కార్యకర్తకు తెలిపారు.

జెడ్పీటీసీ దంపతులు పరామర్శ

విశాలాంధ్ర - సోంపేట : ఈ మండలం కొర్లాం గ్రామానికి చెందిన సీనియర్ వైఎస్సార్ సీపీ నాయకుడు, వ్యాపారవేత్త గుడియా కృష్ణారావు సాహు (73) ఇటీవల మృతి చెందారు. ఆయన కుటుంబానికి సోంపేట జెడ్పీటీసీ తడక యశోద, జోగారావు దంపతులు బుధవారం పరామర్శించి తమ సంతాపాన్ని తెలిపారు. అలాగే లక్ష్మీపురం గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ సభ్యులు తామాడ గణపతి, ఆయన సతీమణి భారతమ్మ దంపతులు ఇద్దరు 5 రోజుల వ్యవధిలోనే మృతి చెందడంతో ఆ కుటుంబాన్ని కూడా పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

బాల కార్మికులను పనిలో పెట్టుకుంటే చర్యలు తప్పవు

విశాలాంధ్ర - టెక్కలి : బాల కార్మికులను పనిలో పెట్టుకుంటే చర్యలు తప్పవని సహాయక కార్మిక అధికారిని ఆర్ రాధాకుమారి అన్నారు. పట్టణ పరిధిలోని పలు దుకాణాలలో బుధవారం బాల కార్మికుల పై ప్రత్యేక డ్రైవను సిబ్బందితో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా పలు దుకాణాలలో పరిశీలించి, దుకాణాల యాజమాన్యాలతో బాల కార్మికులను పనిలో పెట్టుకుంటే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. 18 ఏళ్ల లోపు బాల బాలికలంతా బడిలోనే ఉండాలని, బడి ఈడు పిల్లలు బడి బయట ఉండరాదని సూచించారు. ఎవరైనా బాల, బాలికలను బంధించి వారితో వెట్టి చాకిరి చేయించినట్లు గుర్తిస్తే తమ కార్యాలయాలకు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆమెతో పాటు సిఆర్ఎంటిలు సిబ్బంది ఉన్నారు.

షెడ్యూల్ ఏరియాతో కూడిన ఐటీడీఏ ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర - మందస : జిల్లాలో షెడ్యూల్ ఏరియాతో కూడిన ఐటీడీఏ ను ఏర్పాటు చేయాలని ఆదివాసి గిరిజన సంఘం నాయకులు కోరారు. దీనికై ఈనెల 25న చలో కలెక్టరేట్ కార్యక్రమం జయప్రదం చేయాలని ఆదివాసి గిరిజన సంఘం నాయకులు సవర.ధర్మారావు, సవర. గురునాథ్, సవర వరం పాల్గొనరావు పిలుపునిచ్చారు. బుధవారం సిఐటియు కార్యాలయంలో చలో కలెక్టరేట్ గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐటిడిఏ లేకపోవడంతో గిరిజనులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజనులు సాగు చేస్తున్న కొండపోరం పోగు, బంజర భూములకు ప్రభుత్వం పట్టాలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. గిరిజన భూములను గిరిజనేతరులు తప్పుడు పత్రాలు సృష్టించి దురాక్రమణ చేసుకుంటున్నారని దీనిపైన రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని విమర్శించారు. కొండలోగాం గ్రామంలో గిరిజన సాగులో ఉన్న భూములను గిరిజనేతరులు తప్పుడు పత్రాలు సృష్టించి ఆక్రమించుకుంటున్నారని వారన్నారు. బు దుంబో కాలనీ బుడంబో, కోయిట పొంకాలొ, బలియా సాయి మొదలగు గ్రామాలకు చెందిన గిరిజనుల స్మశాన వాటికను అధికారుల ఆండతో తప్పుడు పత్రాలు సృష్టించి ఆక్రమించుకొనీ గిరిజనులను బెదిరిస్తున్నారు.గిరిజన గ్రామాల్లో విద్య, వైద్యం, మంచినీటి సౌకర్యం రోడ్ల సౌకర్యం కల్పించాలని వారు ప్రభుత్వ డిమాండ్ చేశారు. మాణిక్య పట్నంలో మంచినీటి సౌకర్యం కల్పించాలని ఒరిస్సా రాష్ట్రంతొ ఉన్న సరిహద్దు సమస్యలను పరిష్కరించి గ్రామాలను అభివృద్ధి చేయాలని వారు అన్నారు. జీవో నెంబర్ 3 అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు సవర భాస్కరరావు, రైతు సంఘ నాయకులు ఎం.ధర్మారావు తదితరులు పాల్గొన్నారు

శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయ హుండీ లెక్కింపు

విశాలాంధ్ర - నరసన్నపేట : స్థానిక శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో బుధవారం ఆలయ హుండీ లెక్కింపు జరిగింది. ఆలయ ఈ.ఓ, వి.మాధవి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ హుండీ లెక్కింపులో సుమారు రూ.2,50,506 నగదు వచ్చిందన్నారు. గత సంవత్సరం అక్టోబర్, 28వ తేదీ తర్వాత వచ్చిన ఆదాయాన్ని లెక్కించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సాయి కృష్ణమాచార్యులు, ఆలయ హుండీ పరిశీలకులు, తమ్మినేని రవి, ఏ.ఎస్.ఐ, అసిరినాయుడు, ఆలయ అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

జిరాయితీ భూమిపై అసత్య ప్రచారాలు సరికాదు

పలాస తహశీల్దార్ టి. కళ్యాణచక్రవర్తి

విశాలాంధ్ర - పలాస : పలాస మండలం శాసనం సమీపం కోర్టు భవనాలు ఎదురుగా ఉన్న జిరాయితి భూమిపై కొన్ని సామాజిక మాధ్యమాలలో ఇటీవల పలు అసత్య కథనాలు విడుదల చేసి దానికి తహిసిల్దారును బాధ్యులుగా చేర్చి పలు కథనాలు వెలువడుతున్నాయని, తనకు ఎటువంటి సంబంధం లేకపోయినా తనను బలి పశువు చేసేందుకు కొంతమంది ప్రయత్నిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయంలో తాను మానసింగంగా కృంగి పోతున్నానని అంటూ బుధవారం కార్యాలయానికి వెళ్లిన విలేకరులతో తన ఆవేదన పంచుకున్నారు. జిరాయితి భూములకు సంబంధించి పురాతన రికార్డులు తిరిగేసి చూపించి తగిన వివరాలను అందించారు. పలాస కోర్టు ఎదురుగా 191/3 శాసనం గ్రామం రీసర్వే అనంతరం ఎల్పీ నెం 317లో ఉన్న 85 సెట్లు జిరాయితి స్థలం బల్ల వాసుదేవు పేరున ఉందన్నారు. 1958 సర్వేలో అక్కడ జిరాయితీ భూమిగా రికార్డులలో ఉందన్నారు. ప్రైవేటు వ్యక్తులు వారి భూమిని ఏమి చేసుకున్న తమకు సంబంధం ఉండదని కాని కొంత మంది రెవిన్యూ అధికారులపై నిందలు వేయడం సరికాదన్నారు. జిరాయితీ భూములపై రెవెన్యూ సిబ్బంది ఎటువంటి అజమాయిషి ఉండదని ప్రజలు గుర్తించి తమపై అభియోగాల చేసిన వారిపై తప్పుడు పనులకు పాల్పడని తనపై నింద మోపిన వారిపై చట్ట పరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

పది పరీక్షలకు ఐదుగురు విద్యార్థులు గైర్హాజర్

విశాలాంధ్ర - కవిటి : మండలంలో ఐదు పాఠశాలల్లో జరుగుతున్న పది పరీక్షలకు ఐదుగురు విద్యార్థులు గైర్హాజరైనట్లు మండల విద్యాశాఖ అధికారి ధనుంజయ తెలిపారు. కవిటి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నలుగురు, కవిటి ఎస్విజె వివిఎన్‌హెచ్‌ఎస్‌లో ఒక విద్యార్థి పరీక్షలకు గైర్హాజరైనట్లు ఆయన తెలిపారు. అన్ని పరీక్షా కేంద్రాలలో పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని తెలియజేశారు.

కాకినాడ ఆదిత్యలో ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఉచిత ఆన్లైన్ మాక్ టెస్టులు

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : నగరంలోని ఎల్.ఐ.సి కార్యాలయం ప్రక్కన ఉన్న కాకినాడ ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో ప్రతీ రోజు ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులకు ఉపయోగపడే ఈఏపీ సెట్, నీట్, జెఈఈ అడ్వాన్స్ మరియు మెయిన్స్‌కు ఉపయోగపడే ఆన్లైన్ టెస్టులను ఉచితంగా అందివ్వనట్లు కళాశాల ప్రిన్సిపాల్ కె శివశంకర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇలాంటి టెస్ట్ లు వ్రాయడం వలన విద్యార్థికి కంప్యూటర్ వినియోగంపై అవగాహన వస్తుందన్నారు. విద్యార్థుల భవిష్యత్ కు ఉపయోగ పడే ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎలాంటి సందేహాలు ఉన్న అరసవిల్లి జంక్షన్‌లో ఉన్న తమ కళా శాలలో సంప్రదించవచ్చు అని, లేకపోతే 7997176662 ఫోన్ నెంబరుకు సంప్రదించాలని తెలిపారు.

సస్పెండ్ చేసిన సిబ్బందిని విధుల్లోకి తీసుకోవాలి

విశాలాంధ్ర - టెక్కలి : అనకాపల్లి డిపోలో అన్యాయంగా సస్పెండ్ చేసిన కండక్టర్ డ్రైవర్లను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని ఏపీఎస్ఆర్టీసీ నేషనల్ మజ్దూర్ అసోసియేషన్ నాయకులు డిమాండ్ చేశారు. ఏపీఎస్ఆర్టీసీ నేషనల్ మజ్దూర్ అసోసియేషన్ జోనల్ కమిటీ పిలుపు మేరకు బుధవారం టెక్కలి డిపో ఉద్యోగులు ఎరుపు రంగు బ్యాడ్జిలను ధరించి నిరసనలు తెలుపుతూ భోజన విరామ సమయంలో గ్యారేజ్ గేటు ముందు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ధర్నాలో 1/2019 సర్కులర్ను అమలు చేయాలని, అనకా పల్లి డిపోలో అన్యాయంగా సస్పెండ్ చేసిన కండక్టర్ డ్రైవర్లను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని, అనకాపల్లి డిపో మేనేజర్ వైఖరిని నిరసిస్తూ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్ష, కార్యదర్శులు టిఆర్ మూర్తి, పివి కే.రాజు, గ్యారేజ్ కార్యదర్శి రమేష్, ఆర్‌పిరావు, కె.బాబురావు తదితరులు పాల్గొన్నారు.

రైలు ఢీకొని మూగజీవి మృతి

విశాలాంధ్ర - టెక్కలి : మేజర్ పంచాయతీలో స్థానిక తెంబూరు రహదారిలోని రైల్వే పట్టాలు పై బుధవారం వేకువజామున రైలు ఢీకొని ఓ మూగజీవి (ఆవు) అక్కడికక్కడే మృతి చెందింది. రైలు పట్టాలు దాటుతుండగా ఆవును రైలు ఢీకొనడంతో మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. స్థానికులు సమాచారం మేరకు పరిశీలించిన పంచాయతీ అధికారులు సిబ్బందితో జేసీబీ సహాయంతో పట్టాలపై నుంచి మృతి చెందిన ఆవును తొలగించారు.

దివంగత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ విగ్రహ ఏర్పాటుకు స్థల పరిశీలన

విశాలాంధ్ర - పలాస : పలాస కాశీబుగ్గ మునిసిపాలిటీ కేటి రోడ్డు అభివృద్ధిలో భాగంగా పలాస "ఇందిరమ్మ చౌక్" వద్ద గల దివంగత ప్రధాని ఇందిరా గాంధీ విగ్రహమును మున్సిపల్ అధికారులు తొలగించారు. అభివృద్ధి పనులు పూర్తయి రెండేళ్ల కావస్తున్న విగ్రహం ఏర్పాటు చేయకపోవడంతో జిల్లా కాంగ్రెస్ నాయకులు విగ్రహం ఏర్పాటుకై అనేక మార్లు అధికారుల దృష్టికి తీసుకు వెళ్లిన విగ్రహం ఏర్పాటు కాలేదు. విగ్రహ పునః ప్రతిష్టకు ఏ విధంగా స్పందించలేనందున చివరికి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు జిల్లా నాయకులు పరిధిలో ఇందిరమ్మ విగ్రహాన్ని ఏర్పాటుకై బుధవారం మున్సిపల్ కమిషనర్ నడిపేనా రామారావు, కాశీబుగ్గ డి.ఎస్.పి వెంకట అప్పారావు సమక్షంలో విగ్రహ స్థాపన కొరకు దిమ్మను నిర్మించేందుకు స్థలమును పరిశీలించారు. ప్రజలకు అంతరాయం లేకుండా రోడ్డు మార్గం మధ్యలో నిర్మించడానికి నిర్ణయం తీసుకున్నారు. అధికారులు తీసుకున్న నిర్ణయపై కాంగ్రెస్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగ్గా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ కొద్ది రోజుల్లో నిర్మాణ కార్యక్రమాలు నిర్వహించి ఇందిరమ్మ విగ్రహాన్ని పునః ప్రతిష్ఠ కార్యక్రమం నిర్వహిస్తామని డిసిసి అధ్యక్షులు అంబటి కృష్ణ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో, డీసీసీ జిల్లా కాంగ్రెస్ కమిటీ, గాదం వెంకట త్రినాథ్ రావు, జిల్లా ఇన్చార్జి, ప్రధాన కార్యదర్శి, మధుసూదన రావు, పాల్గొన్నారు.

నేటి నుంచి నవ చేతన నూతన విద్యపై శిక్షణ

విశాలాంధ్ర - ఆమదాలవలస : అంగన్వాడి కార్యకర్తలకు గురువారం నుంచి మూడు రోజులపాటు నవచేతన నూతన విద్యా విధానంపై శిక్షణ ఇవ్వనున్నట్లు సిడిపిఓ అనురాధ బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొ న్నారు. ముఖ్యంగా పోషణ భీ పడాయి భీ అంశా లపై 20,21,22 తేదీ ల్లో అంగన్వాడీ కార్యకర్తలకు ఆముదాలవలస ఐసిడిఎస్ ప్రాజెక్టులో శిక్షణ ఇవ్వనున్నట్లు వివరించారు. అలాగే సంస్థ నిర్వహించే సర్వీసుల్లో న్యూట్రీషియన్ ఆదర్శల వంటి విధా నాల పైన కూడా ఈ శిక్షణ కార్యక్రమంలో వివరించనున్నారు. నిర్దేశిత సమయానికి కార్యకర్తలు హాజరుకావాలని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

సమస్యలు పరిష్కారానికి కృషి చేయండి

మాజీ ఏఎంసీ ఉపాధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి

విశాలాంధ్ర - మెళియాపుట్టి : మెళియాపుట్టి మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో గత కొంత కాలంగా వివిధ ప్రజా సమస్యలు అపరిష్కృతంగా ఉన్నాయని వాటి పరిష్కారానికి కృషి చేయాలని స్థానిక ఎమ్మెల్యే మామిడి గోవిందరావు దృష్టికి మెళియాపుట్టి మాజీ మండల పార్టీ అధ్యక్షులు, పాతపట్నం ఏఎంసీ మాజీ ఉపాధ్యక్షులు అనపాన రాజశేఖరరెడ్డి తీసుకొని వెళ్లారు. అమరావతిలో ఉన్న ఎమ్మెల్యే మామిడి గోవిందరావుకు బుధవారం నాడు స్థానిక నాయకులతో అక్కడికి వెళ్లి ఆయన కలిసి మండల కేంద్రంలో గల పలువురు పేద ప్రజానీకం ఇళ్ళు స్థలాలు లేక ఇబ్బందులు పడుతున్నారని, వారికి స్థలాలలతో పాటు గృహాలు సైతం మంజూరు చేయాలని, పలు వీధులలో రహదారులు, డ్రైనేజీల నిర్మాణాలను మంజూరు చేయాలనీ, త్రాగునీరు, సాగునీరుకు ఇక్కట్లు పడుతున్నారని వాటిని సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి వాటి పరిష్కరనికి కృషి చేయాలని వివిధ సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్యే ఎంజీఆర్ కు కలిసిన వారిలో రాజశేఖర్ రెడ్డితో పాటు టిడిపి నాయకులు హనుమంతు చంద్రశేఖర్, బమ్మిడి భాస్కర్ రావు, విష్ణు పండా, శంకర్, యువకులు తదితరులున్నారు.

మైనర్ బాలిక అత్యాచారంపై డీఎస్పీ విచారణ

విశాలాంధ్ర - కవిటీ : కవిటి మండలం ఓ గ్రామంలో మైనర్ బాలికపై 35 ఏళ్లు వయస్సు కలిగిన వరసకు మేనమామ అయిన వ్యక్తి ఈ నెల 11న అత్యాచారానికి పాల్పడ దంతో ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈ సంఘటనపై బుధవారం ఇచ్ఛాపురం సీఐ మీసాల చిన్నమనాయుడు ఆధ్వర్యంలో కాశీబుగ్గ డీఎస్పీ వెంకట అప్పారావు విచారణ చేపట్టారు. గ్రామంలో ఇరుగు పొరువారిని విచారించి వారి వివరణలను తీసుకున్నారు. నిందితుడిని కఠినంగా శిక్షిస్తామని తెలిపారు.

కవిటి ఏవోగా శ్రీదేవి

విశాలాంధ్ర - కవిటీ : కవిటి మండల ఏవోగా పిరియా. శ్రీదేవి బుధవారం ఇంచార్జ్ ఏవో బడగల దుర్గాప్రసాద్ నుండి బాధ్యతులు తీసుకున్నారు. ఇక్కడ పని చేస్తున్న బి.దుర్గాప్రసాద్ బదిలీ కావడంతో ఆయన స్థానంలో సీతంపేటలో పని చేస్తున్న శ్రీదేవిని ఇక్కడకు బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతుల సమస్యలను పరిష్కరించేందుకు, రబీలో రైతులకు సూచనలు, సలహాలు అందిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా వ్యవసాయ సహాయకులు అభినందించారు.

భార్య హత్యకేసులో భర్త అరెస్ట్



విశాలాంధ్ర - ఎచ్చెర్ల : మండలంలోని సంతశీతా రాంపురం గ్రామంలో ఈ నెల 17వ తేదీ రాత్రి భార్యను హత్య చేసిన సంఘటనలో భర్తను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఎచ్చెర్ల పోలీస్ స్టేషన్లో బుధవారం ఏర్పాలుచేసిన విలేకర్ల సమావేశంలో జేఆర్ పురం సీఐ ఎం.అవతారం వెల్లడించారు. గాలి అప్పలరెడ్డి, నాగమ్మలకు 22 ఏళ్ల క్రితం వివాహమైందని, కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తు న్నారన్నారు. ఈ దంపతులకు కుమారుడు, కుమార్తె ఉన్నారు. భార్యాభర్తలు ఇద్దరూ ఎప్పుడులాగే సోమవారం రణస్థలం మండలం కొవ్వాడ గ్రామంలో సరుగుడు, నీలగిరి తోటలు నరికే పని పూర్తిచేసుకుని రాత్రి 7.30 గంటలకు ఇంటికి చేరుకున్నారు. మద్యం సేవించే అలవాటు ఉన్న అప్పలరెడ్డి ఆ రోజు కూడా అదే మత్తులో శారీరక వాంఛ తీర్చమని భార్యతో గొడవపడ్డాడు. ఇందుకుఆమె నిరాకరించడంతో అనుమానంతో ఆయన విచక్షణ కోల్పోయి ఇంట్లో ఉన్న కత్తితో భార్యపై దాడిచేసి హతమార్చాడు. ఆ తర్వాత తానే హత్యచేసినట్టు వీఆర్వో ఎదుట అప్పలరెడ్డి లొంగిపోయాడు. కుమారుడు త్రినాథ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు హత్యకేసు నమోదు చేశామన్నారు. ఎస్ఐలు వి. సందీప్ కుమార్, కృష్ణ పాల్గొన్నారు.

జిల్లా తెదేపా అధ్యక్షులు కలమటను కలిసిన జిల్లా బీజేపీ అధ్యక్షులు సిరిపురం

విశాలాంధ్ర - కొత్తూరు : కొత్తూరు మండలం మాతలలో గల కలమట క్యాంప్ కార్యాల యంలో శ్రీకాకుళం పార్లమెంట్ తెదేపా అధ్యక్షులు కలమట వెంకటరమణ మూర్తిని మర్యాద పూర్వకంగా బీజేపీ జిల్లా అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు కలిసారు. వారిరువూరు. మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను, అభివృద్ధి పనులను గ్రామ స్థాయిలో ప్రతి ఒక్కరికి చేరావేసేల చర్యలు తీసుకోవాలని భావించారు ఈ కలయికలో కొత్తూరు బీజేపీ అధ్యక్షులు బురాడ భాస్కర్‌రావు పాతపట్నం బీజేపీ అధ్యక్షులు షణ్ముఖరావు తదితరులు ఉన్నారు.

రైస్ మిల్ కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలి

విశాలాంధ్ర - టెక్కలి : రైస్ మిల్ కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలని, పిఎఫ్, ఇ.ఎస్.ఐ చట్టబద్ధమైన సౌకర్యాలు అమలు చేయాలని రైస్ మిల్లులు వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కన్వీనర్ బి.వాసుదేవరావు డిమాండ్ చేరు. సిఐటియు అనుబంధ రైస్ మిల్లుల వర్కర్స్ యూనియన్ జిల్లా 4వ మహాసభను కోటబొమ్మాళిలో నిర్వహించారు. ముందుగా కొత్తపేట జంక్షన్ నుండి కోటబొమ్మాళి సంతమైదానం వరకు ప్రదర్శన నిర్వహించారు. అనంతరం జరిగిన రైస్ మిల్లులు కార్మికుల యూనియన్ జిల్లా కన్వీనర్ హెచ్.ఈశ్వరరావు అధ్యక్షతన ఆయన మాట్లాడుతూ రైస్ మిల్ లు యాజమాన్యాలు కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వడం లేదని, పి.ఎఫ్, ఇ.ఎస్.ఐ అమలు చేయడం లేదని అన్నారు. కార్మికులకు చట్టబద్ధమైన సౌకర్యాలు అమలు చేయకుండా తీవ్ర శ్రమ దోపిడీకి గురిచేస్తున్నాయని అన్నారు. రైస్ మిల్ లు యాజమాన్యాలు కార్మికుల పట్ల నిర్లక్ష్య వైఖరి వీడి వెంటనే సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేసారు. రైస్ మిల్ కార్మికులు బస్తాలు మోసేటప్పుడు నడుం జారినా, యంత్రాలు వద్ద ప్రమాదాలకు గురైన యాజమాన్యాలు పట్టించుకోవడం లేదని కార్మికులకు ఎటువంటి ఆసరా ఉండడం లేదని ఆవేదన వ్యక్తం చేసారు. ఐఎల్ఓ నిబంధనలు ప్రకారం బస్తా బరువు 50 కిలోలకు మించి ఉండకూడదని కాని 90 కిలోలు, 100 కిలోలు వరకు బరువులు మోయాల్సి వస్తుందని వాపోయారు. బస్తా బరువు యాభై కిలోలకు మించకుండా జిల్లా యంత్రాంగం తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. కార్మికులకు చట్ట ప్రకారం పి.ఎఫ్, ఇ.ఎస్.ఐ, విడిఎ, గ్రాట్యూటీ అమలు చేయాలని, జీవోను వెంటనే ఇవ్వాలని కోరుతూ భవిష్యత్తులో పోరాటాలు నిర్వహించాలని మహసభలో తీర్మానించారు. ఈ మహాసభలో సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సి.హెచ్. అమ్మన్నాయుడు, జిల్లా కార్యదర్శి హనుమంతు. ఈశ్వరరావు, నంబూరు. షణ్ముఖ రావు, కె.సూరయ్య, రైస్ మిల్ వర్కర్స్ మాట్లాడారు. నూతన కమిటీ ఎన్నిక... మహసభలో రైస్ మిల్ వర్కర్స్ యూనియన్ జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కె.సూరయ్య, అధ్యక్షులు కె.కేశవరావు, ప్రధాన కార్యదర్శిగా హనుమంతు. ఈశ్వరరావు, ఉపాధ్యక్షులుగా గొండు.నీలన్న, టి.లక్ష్మీనారాయణ, సహాయ కార్యదర్శులుగా డొక్కర.కామయ్య, ఎస్.ఆనందరావు, కోశాధికారిగా బోర.శ్రీనులతో పాటు 15 మందితో నూతన కమిటీని ఎన్నుకున్నారు.

ఈనెల 23న కోమర్తి రానున్న నటుడు ఆర్.నారాయణమూర్తి

విశాలాంధ్ర - నరసన్నపేట : ఈ నెల 23వ తేదీన మండలంలోని కోమర్తి గ్రామానికి ప్రముఖ సినీ నటుడు, ఆర్.నారాయణమూర్తి రానున్నారు. కోమర్తి అమరవీరుల స్మారక కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న మామిడి అప్పలసూరి వర్ధంతి సమావేశానికి నారాయణమూర్తి ముఖ్య అతిధిగా హాజరవుతారు. వర్ధంతి సంధర్భంగా అప్పలసూరి జీవిత చరిత్ర పుస్తకాన్ని నారాయణ మూర్తి ఆవిష్కరిస్తారు. ఈ కార్యక్రమానికి అప్పలసూరి అభిమానులు హాజరై, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోమర్తి అమరవీరుల స్మారక కమిటీ కోరారు.

మెడికల్ షాపుల యూనియన్‌కు ఒకే ఒక్కడు..!

20 ఏళ్లగా పలాస కాశీబుగ్గలో మెడికల్ మాఫీయా..?

విశాలాంధ్ర - పలాస : పలాస కాశీబుగ్గలు గత 20 ఏళ్లుగా మెడికల్ షాపుల యూనియన్ కు ఒకే ఒక్కడు.. అధ్యక్షుడుగా కొనసాగుతూ సంబంధిత అధికారులను లోబర్చుకొని పలాస కాశీబుగ్గలో మెడికల్ మాఫియా సాగిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. యూనియన్ కు 20 ఏళ్లుగా ఎన్నికలు పెట్టకపోవడం, అంతా ఆయన ఆధిపత్యంపై కొంత మంది మెడికల్ షాపుల నిర్వాహకులు ఆయనను ప్రశ్నిస్తే వారిని బెదిరించడం, వారి మెడికల్ షాపులపై అధికారులతో దాడులు చేయించి, కేసులు రాయించడం వంటి బెదిరింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొంతమంది ఆయన బెదిరింపులకు తట్టుకోలేక ఆయన చెప్పిన మాటలకు తలొగ్గి తమ వ్యాపారాలు చేసుకోవడం అధికారులకు మామూళ్ల వసూళ్లలో కూడా ఆయన కీలకంగా వ్యవహరించడంతో ఆయన అడిగినంత డబ్బులు ఆయనకే ముట్టజెప్పడం జరుగుతుందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇటీవల పలాసలో డివిజన్ మెడికల్ షాపుల వ్యాపారులతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశానికి మూడు జిల్లాల డ్రగ్ ఇన్ స్పెక్టర్లు హాజరయినప్పటికీ రహస్య సమావేశంగానే నిర్వహించారు. పలాస కాశీబుగ్గలో ఉన్న మెడికల్ షాపులలో జరుగుతున్న వ్యవహారం అధికారులకు తెలియజేస్తే తన బండారం బయట పడుతుందనే భయంతో ఆయన అంతా రహస్యంగా చేశారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రతీ ఏడాదికి డ్రగ్ ఇన్స్పెక్టర్‌కు అందజేయాలనే ఉద్దేశ్యంతో ఒకే ఒక్కడు..ఒక్కో దుఖాణం నుంచి వేలాది రూపాయలు వసూలు చేసి అందులో ఆయన కొంత ఉంచుకొని మిగిలిన మెత్తం డ్రగ్ ఇన్స్పెక్టరు అందిస్తున్నారని తెలుస్తుంది.డ్రగ్ ఇన్స్పెక్టర్ నెలకు ఏదు సార్లు పలాస వస్తున్నప్పటికీ ఎవరి దుఖాణాలకు వెళ్లి తణిఖీలు చేసిన దాఖలాలు లేకుండా అంతా అధ్యక్షుడు చూసుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి. అంతే కాకుండా డ్రగ్ ఇన్స్పెక్టర్ కు ఒక లాడ్జీలో నివాసం ఏర్పాటు చేసి విందు, మందు, ఏర్పాటు చేసి ఆయనకు ప్రసన్నం చేసుకొని తనకు వ్యతిరేకంగా ఉన్న దుఖాణదారులకు ఆయనతో బెదిరించి వారికి కూడా అధ్యక్షులు చెప్పుచేతల్లో పెట్టించుకొని గత 20 ఏళ్లలో ఆయన మెడికల్ మాఫియా పలాసలో నడుపుతూ ఆయన ఆడిందే ఆట పాడిందే పాట జరుగుతుందనే విమర్శలు కూడా వినిపిస్తున్నాయి.

లక్షలాధి రూపాయలు వ్యయం పెట్టి హెరీల్ సేల్ వ్యాపారం చేస్తున్న వారు కూడా ఆయన చెప్పుచేతుల్లో పెట్టుకుంటున్నారంటే సామాన్య మెడికల్ వ్యాపారులు పరిస్థితి మరింత దారుణంగా మారిందటే ఆయన ఎంతటి ఘనడో అర్థం అవుతుందని, ఎక్కడ లేని నియమ నిబంధనలు పలాసలో మెడికల్ షాపులకు ఆయన విదిస్తున్నారని తెలుస్తోంది.ప్రతి ఆదివారం పలాసలో ఒకటి, కాశీబుగ్గ ఒక దుఖాణం తెరవాలని నిభందన విదించడంతో సామాన్య ప్రజలకు అత్యవసర పరిస్థితిలలో మందులు దొరికే పరిస్థితి ఉండడం లేదు. దీనిపై అడిగిన వారికి అధ్యక్షులు బెదిరింపు చర్యలు చేస్తుండడంతో ఆయనకు ఎదురు తిరిగి దుఖాణాలు తెరిచే పరిస్థితి లేకపోవడంతో మధ్యలో సామాన్య రోగులు మందులు కోసం ఇబ్బందులు పడే పరిస్థితి ఏర్పడుతుంది. దీనిపై మూడు జిల్లాల డ్రగ్ ఇన్స్పెక్టర్ లు ఆయన చేతులలో ఉండడంతో ఉత్తరాంధ్రకు చెందిన ఉన్నతాధికారి జోక్యం చేసుకుంటేనే పలాసలో డ్రగ్ మాఫియా నియంత్రణ కాగలదని ఆ విదంగా ఉత్తరాంధ్ర మెడికల్ అధికారులు దీనిపై చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

సిండికేట్‌గా ఆసీలు వేలం పాటలు

విశాలాంధ్ర - పలాస : పలాస కాశీబుగ్గ పురపాలక సంఘంలో ఆశీలు పాట జరగాలంటే కొన్ని నియమ రింభందనలకు అనుగుణంగా జరగాలి కాని మున్సిపల్ కమీషనర్ సాక్షిగా వేలం పాటదారులకు సిండికేట్ లుగా మారి కేవలం ఇద్దరు వ్యక్తులతో నామినేషన్లు వేయించి అధికార పార్టీ నాయకులకు ఆశీల పాటలు కట్టబెడ్డంతో పలు విమర్శలు వినిపిస్తున్నాయి . సిండికేట్ విదానాన్ని విరుద్ధంగా పనిచేయాల్సిన అధికారులే వారిని ప్రోత్సహించడంతో చర్చనీయాంశంగా మారింది. గత నాలుగేళ్లుగా ఇదే పరిస్థితి కొనసాగుతున్నప్పటికీ మార్పుకు చర్యలు తీసుకుంటు న్నామని చెబుతున్న అధికారులు మళ్లీ కూటమి ప్రభుత్వంలో ఇదే ఒరవడి కొనసాగించడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ మార్కెట్ ఆశీల వేలం పాటలు బుధవారం కమీషనర్ రామారావు ఆద్వర్యంలో నిర్వహించారు. ఈ వేలం పాటలో ఇద్దరు మాత్రమే పాల్గొనడం జరిగింది. అందులో పిడుగు పాపారావు 15.90 లక్షల రూపాయలకు వేలం పాట పాడగా జోగ క్రిష్ణారావు 16 లక్షల రూపాయలకు పాట పాడగా, అత్యధికంగా గత ఏడాదికి పది వేల రూపాయలు ఎక్కువ పాట పాడి కమీషనర్ ప్రశంసలు పొందిన జోగ క్రిష్ణారావు దక్కించుకున్నట్లు కమీషనర్ ప్రకటించారు. అయితే కమీషనర్ కూటమి ప్రభుత్వ నాయకులు అనుకూలంగా ప్రవర్తిస్తుండడంతో ఇటీవల కేంద్ర, రాష్ట్ర మంత్రులు కమీషనర్ పై ప్రశంసంలు జల్లు కరిపించడంతో మార్కెట్ ఆశీల పాటలతో పాటు పలువురు టిడిపికి చెందిన కాంట్రాక్టర్లుకు అభివద్ధి పనులు అప్పగించి అధికార పార్టీ మన్ననలు కమీషనర్ పొందుతున్నట్లు విమర్శలు వినిపిస్తున్నాయి.

వంశధార జలాలు సాధనే ధ్యేయం

విశాలాంధ్ర - మందస : మందస మండలంతో పాటు ,ఇచ్ఛాపురం నియోజకవర్గం రైతాంగం చిరకాల వాంఛ అయిన వంశధార జలాలు సాధన ధ్యేయంగా పని చేయడం జరుగు తుందని వంశధార జల సాధన సభ్యులు అన్నారు.బుధవారం మండలం హరిపురం లో మార్పు పద్మనాభం స్మారక గ్రంథాలయంలో జలసాధన సభ్యులు కొర్ల హేమారావు చౌదరీ అధ్యక్షతన సమావేశమై వంశధార జలాలు సాధన కమిటీనీ ఏర్పాటు చేసారు. కమిటీ అధ్యక్షులుగా మార్పు మన్మధరావు, ఉపా ధ్యక్షులుగా దర్మార్పు వెంకట్రావు, కార్యవర్గ సభ్యులుగా ఎస్.ఈశ్వరరావు, డి.వైకుంతరావు, బి.ధర్మారావు, వి.మాధవరావు, కె.దాశరథి, ఎ.సుధాకర్, ఎన్.హడ్డి,జి.లోకనాధం, కె.గంగాధరరావు, ఎం.రమణ, ఎ.త్రినాధరావు, ఎం.బాబూరావు, బి.పురుషోత్తం, డి.మోహనరావు, బి.పాపారావు, కె.వాసు, ఉమా మహేశ్వరరావులు ఉన్నారు. ప్రాంతాలు వారీగా కమిటీలు త్వరలో ఏర్పాటు చేస్తామని ప్రధాన కార్యవర్గాన్ని కూడా విస్తరిస్తామని సభ్యులు ప్రకటించారు.

మార్కెట్ ఆశీల వేలం పాట వారణాసి అయ్యప్పకే

విశాలాంధ్ర - హిరమండలం : బుధవారం హిర మండలం మేజర్ పంచాయతీ మార్కెట్ ఆశీల వేలం పాట హిర మండలం మేజర్ పంచాయతీ కార్యాలయం లో టెక్కలి డివిజనల్ పంచాయతీ అధికారి, ఈఓ పిఆర్డీడి గోవిందరావు, ఈఓటి హరికృష్ణ లఆధ్వర్యంలో జరిగింది. ఈ వేలం పాటలో 14 మంది పాట దారులు పాల్గొన్నారు, రూ8లక్షలు రూపాయలుకు హిరమండలం పంచాయతీ కి చెందిన వారణాసి అయ్యప్ప వేలం పాట పాడి కైవసం చేసున్నారు. సంత్సరం 2025 ఏప్రిల్ 1 వతేది నుంచి 2026 మార్చి 31 వరకు ఒక ఏడాది పాటు మార్కెట్ ఆశీలు ను వాసులు వారణాసి అయ్యప్ప వసూల్ చేసుకుంటారు, సర్కార్ వారి పాట 6 లక్షల65 వేల రూపాయలు కాగా 14 మంది పాట దారులు పోటా పోటీగా 8 లక్షలు రూపాయలకు అయ్యప్పవేలం పాటను దక్కించు కున్నారు,, జూనియర్ సహాయకులు డి వర కార్తీక్ పంచాయతీ సిబ్బంది, వార్డు సభ్యులు, ఎంపీటీసీ సభ్యులు, జడ్పీటీసీ పి బుచ్చిబాబు తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా టీడీపీ : సోషల్ మీడియా కన్వీనర్ బగ్గు అర్చన

విశాలాంధ్ర - నరసన్నపేట : నియోజకవర్గంలోని కార్యకర్తలకు తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని నియోజక వర్గ సోషల్ మీడియా కన్వీనర్, బగ్గు అర్చన అ న్నారు. బుధవారం పట్టణంలో 11వ వార్డ్ పరిధిలో వార్డ్ సభ్యులు, బోయిన సతీష్ ఆధ్వ ర్యంలో క్లస్టర్ ఇంఛార్జ్, గొద్దు చిట్టిబాబు అధ్యక్షతన టీడీపీ సభ్యత్వ కార్డులను అర్చన పంపిణీ చేశారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ కష్టకాలంలో పార్టీని నమ్ముకొని, నియోజకవర్గ ఎమ్మెల్యేగా, బగ్గు రమణమూర్తికి అండగా నిలిచి, గెలిపించిన మీఅందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్య క్రమంలో మేజర్ పంచాయితీ వైస్ సర్పంచ్, సాసుపల్లి కృష్ణబాబు, కళింగ కార్పొరేషన్ రాష్ట్ర ఛైర్మన్, రోణంకి కృష్ణంనాయుడు, టిడిపి నాయకులు, కింజరాపు రామారావు, తాళాభక్తుల గోవిందరావు, సరిపల్లి మధు, గొలివి రామారావు, వూణ్ణ వేంకటేశ్వరరావు, వారణాశి రమేష్, పట్నాన నాగేశ్వరరావు, బతకల గోపి, బలగ ప్రహర్ష కుమార్, లక్కోజు రామకృష్ణ పాల్గొన్నారు.

సకాలంలో పన్నులు వసూలు చేయాలి

విశాలాంధ్ర - ఇచ్ఛాపురం : స్థానిక సంస్థల అభివృద్ధికి పన్నుల సేకరణ ప్రధాన మార్గమని, సబ్బంది పన్ను వసూళ్ళను వేగవంతం చేయాలని కమీషనర్ ఎన్. రమేష్ అన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సర పన్నుల వసూళ్ళపై బుధవారం కార్యాల యంలో వార్డు అడ్మినిస్ట్రేషన్ సెక్రటరీలతో సమావేశమైయ్యారు. మున్సిపాలిటీ పరిధిలో ఇంటి పన్ను, నీటి పన్ను, ఖాళీ జాగా పన్నులు, షాప్ రూమ్స్, ఆక్రమణ పన్నులు, ప్రకటనల పన్నులు మొదలుగు పన్నులు వసూలు వేగవంతం చేయుటకు చేపట్టే చర్యలపై సమీక్షించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరమపు పన్నుల వసూలు డిమాండ్ 316.43 లక్షలకు గాను 181.25లక్షలు వసూలు చేయగా ఇంకా 135.18 లక్షల బకాయిలు ఉన్నాయని, ప్రజలు తాము కట్టాల్సిన పన్నులను మార్చి నెలాఖరు నాటికి చెల్లించి సహకరించాలని కోరారు. మేనేజర్ వై. అప్పలస్వామి, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ పి. మోహన్‌లు ఈ సమీక్షలు పాల్గొన్నారు.

డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో భాగస్వామ్యం

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో అందరూ భాగస్వామ్యం కావాలని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ కేఆర్ రజని అన్నారు. వర్సిటీలో బుధవారం పోలీసు శాఖ ఆద్వర్యంలో నిర్వహించిన సంకల్పం కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. మాదక ద్రవ్యాల వినియోగం వల్ల మానవతా విలువలు దిగజారిపోతున్నాయన్నారు. డ్రగ్స్ క్కు దూరంగా ఉంటూ లక్ష్యానికి చేరువకావాలన్నారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ రెక్టార్ ప్రొఫెసర్ బి.అడ్డయ్య, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి.సుజాత, ఎచ్చెర్ల ఎస్ఐ వి.సందీప్‌కుమార్, వర్సిటీ ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎస్.ఉదయభాస్కర్, డాక్టర్ ఎస్.అనూరాధ, డాక్టర్ సీహెచ్. రాజశేఖరరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డ్రగ్స్ నివారణపై అవగాహన చైతన్యపర్చే వర్సిటీ విద్యార్థులు రూపొందించిన యాప్ను వీసీ ఆవిష్కరించారు.

అంబుగాం పరీక్ష కేంద్రంలో డీఈవో తనిఖీ

విశాలాంధ్ర - మందస : జిల్లాలో 10వ తరగతి పరీక్షలు కట్టు దీట్టమైన భద్రతల మధ్య ఈ నెల 17 తేది నుండి ప్రారంభమై కొనసా గుతున్నాయని జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ తిరుమల చైతన్య తెలిపారు. బుధవారం అంబుదాం పరీక్ష కేంద్రంను పరిశీలించారు. 10వ తరగతి విద్యార్థులు 1080 మంది మందస మండలంలోని 6 పరీక్ష కేంద్రాలలో కట్టు దిట్టమైన భద్రత నడుమ ప్రశాంతముగా రాస్తున్నారని అన్నారు. పరీక్షలు జరుగుతున్న తీరు పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయనతో పాటు మండల విద్యాశాఖాధికారి ఎం.లక్షణరావు ఉన్నారు. పరీక్ష కేంద్రంలో త్రాగునీరు, గాలి, లైట్లు, ఫ్యాన్లు సౌకర్యాలను పరిశీలించారు. విద్యా ర్థులు ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాస్తున్నారని సంతృప్తి వ్యక్తం చేసారు.పరీక్ష కేంద్రం నందు పరీక్షల సూపరింటెండ్‌గా అనంతరావు, మరియు డిపార్ట్మెంట్ అధికారిగా చక్రధర్ వ్యవరించారని ఆయన తెలియజేశారు.

హిరమండలం పిహెచ్‌సిలో జెమ్స్ క్యాన్సర్ పరీక్షలు

విశాలాంధ్ర - హిరమండలం : బుధవారంహిర మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కిమ్స్ పొండే సన్ రీసెర్చ్సెంటర్ మరియు జెమ్స్ క్యాన్సర్ హాస్పిటల్ వారు ఉచితంగా క్యాన్సర్ పరీక్షలు నిర్వహించడం జరిగిందని వైద్యా ధికారి డా,, ఫరూక్ హుస్సేన్ విలేకరుల కు తెలిపారు, ఈ సందర్భంగా 70 మందికి వైద్య సేవలు ఎక్స్ రే, అల్ట్రా సౌండ్ స్కాన్ మెమో గ్రోఫీ తదితర వైద్య, రక్త పరీక్షలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. క్యాన్సర్ వ్యాదికి బెంగ పెట్టు కోవాల్సిన అవసరం లేదని అంకలాజీ వైద్యు లు డాక్టర్ సందీప్ తెలిపారు. ఈ కార్యక్రమం లోజెమ్స్ వైద్యులు డాక్టర్ వెంకట్ రమణ,సి హెచ్ఓ రామారావు, హెచ్‌వి రోజా రమణి జెమ్స్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

వ్యోమగాములకు ఐతమ్ స్వాగతం

విశాలాంధ్ర - టెక్కలి : నాసా ప్రయోగించిన అంతరిక్ష వ్యోమగాముల్లో భారత సంతతికి చెందిన సునీతా విలియమ్స్, విల్మోర్ ఇతరులు 9 నెలల సుదీర్ఘ నిరీక్షణ తరువాత అంత రిక్షం నుండి సురక్షితంగా భూమిపైకి చేరుకోవడం పట్ల ఐతమ్ డైరెక్టర్ ప్రొఫెసర్ వివి. నాగేశ్వరరావు హర్షం వ్యక్తం చేస్తూ ప్రకటించారు. ఈ మేరకు బుదవారం గ్రంథాలయం ఆద్వర్యంలో డైరెక్టర్ ప్రొఫెసర్ వివి. నాగేశ్వరరావు, గ్రంథాలయాధికారి డాక్టర్ ఎం.సుబ్బారావు ఇతర సిబ్బంది బ్యాన్ ద్వారా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ వ్యోమగాములను సురకి తంగా భూమిపైకి తీసుకురాడానికి కృషిచేసిన శాస్త్రవేత్తల కృషిని శ్లాఘించారు. వ్యోమగాములు ధైర్య సాహసాలతో ఉండడం, వారికి తగిన సాంకేతిక సహకారం లభించడం కలిచొచ్చిన అదృష్టమనాన్నారు. గ్రంథాలయ సిబ్బంది షన్ముఖరావు, మోహన్, వెంకటష్‌పాల్గొన్నారు.

పశువులకు గాలికుంటు వ్యాధి టీకాల విధిగా వేయించుకోవాలి

విశాలాంధ్ర - మెలియాపుట్టి : పశుసంవర్ధక శాఖ వారి ఆధ్వర్యంలో గ్రామాలలోని పశువులకు గాలికుంటు వ్యాధి ప్రబలకుంట టీకాలు వేయడం జరుగుతుందని ప్రతి రైతులు, పశువుల పెంపకందారులు విధిగా టీకాలు వేయించు కోవాలని పాతపట్నం పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ మంచు కరుణాకర్ తెలిపారు. బుధవారం నాడు మండలంలో గల ముక్తాపురం గ్రామంలో పశువులకు టీకా వేస్తున్న ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాలికుంటు వ్యాధి వల్ల పాల ఉత్పత్తిని తగ్గి పాడిరైతుకు నష్టాన్ని మిగుల్చుతుందని, పశువులు అనారోగ్యాల పాలు కాకుండా టీకాలు వేయించే విధంగా రైతులు దృష్టి సారించాలన్నారు. ఈ ప్రక్రియ నెల 30వ తేదీ వరకు జరుగుతుందని తెలియజేస్తూనే మండల వ్యాప్తంగా అన్ని పశువులకు వేయడానికి టీకా సిద్ధం చేశామన్నారు. రైతులు పశు వుల పెంపకందారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

విశాలాంధ్ర - కవిటి : విద్యార్థులకు నాణ్యమైన భోజనంను అందించాలని ఎంఈవో ధనుంజయ మజ్జి అన్నారు. బుధవారం బొరివంక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనంలో నాణ్యత పరిశీలించారు. పాఠశాల రికార్డులు పరిశీలించారు. మెనూ ప్రకారం భోజనం తయారు చేయాలని ఆదేశించారు. అనంతరం పాఠశాలలో జరుగుతున్న ఆడిటులో పర్నేచర్, డ్రింకింగ్ వాటర్, టాయిలెట్లుపై జరుగుతున్న ఆడిటును దగ్గరుండి యాప్లో నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీ తులసి,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఈ నెల 22 నుండి కేజీబీవీల్లో ప్రవేశాల కోసం ఆన్ లైన్ దరఖాస్తులు స్వీకరణ : ప్రిన్సిపాల్ ఎస్.కృష్ణావేణి

విశాలాంధ్ర - హిరమండలం : ఈ నెల 22వ తేది నుంచి కస్తూరి బా గాంధీ బాలికల విద్యా లయం లో 6 వ తరగతి, ఇంటర్ బైపీసి కోర్స్ ల లో ప్రవేశం నకు ఆన్ లైన్లో దరఖాస్తు చేసుకో వాలని హిర మండలం కేజీబీవీ ప్రిన్సిపాల్ ఎస్ కృష్ణ వేణి పత్రికా ముఖం గా కోరారు. రాష్ట్రంలోని 352 కేజీబీవీల్లో 2025 - 26 విద్యా సంవత్సరానికి గానూ 6, 11 తరగతుల్లో ప్రవేశాల కోసం, 7, 8, 9, 10, 12 తరగతుల్లో మిగిలిన సీట్ల భర్తీ కోసం బాలికల నుండి ఆన్ లైన్ దరఖాస్తులు మార్చి 22 నుండి ఏప్రిల్ 11 వరకు అందుబాటులో ఉంటాయని అన్నారు. అనాథలు, బడి బయట పిల్లలు, డ్రాపౌట్స్ (బడి మానేసిన వారు) పేద, ఎస్.సి, ఎస్.టి, బిసి, మైనారిటీ, బి.పి. ఎల్ బాలికలు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. ఆన్లైన్ ద్వారా వచ్చిన దరఖాస్తులు మాత్రమే అడ్మిషన్ కొరకు పరిగణింపబడతాయని తెలిపారు. ఈ దరఖాస్తు హెచ్‌టీటీపీఎస్://ఏపీకెజీబీవీ.ఏపీసీఎఫ్ఎస్ఎస్.ఇన్) సైట్ ద్వారా పొందగలరుని ఎంపికైన విద్యార్థులకు ఫోన్ మెసేజ్ ద్వారా సమాచారం అందుతుందిని. సంబంధిత పాఠశాల నోటిఫికేషన్ బోర్డు లో చూసుకోవచ్చునని కృష్ణవేణి తెలిపారు.

నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమీషన్ వైస్ చైర్మన్‌గా సంతోష్

విశాలాంధ్ర - ఇచ్ఛాపురం : ది నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమీషన్ నూతన కార్యవర్గంలో ఇచ్ఛాపురంకు చెందిన సంతోష్‌కుమార్ సాహు స్థానం దక్కించుకున్నారు. ఆయన జిల్లా విభాగం వైస్ ఛైర్మన్‌గా నియమితులయ్యారు. విశాఖ పట్టణంలో ఇటీవల జరిగిన కార్యక్రమంలో నియామక పత్రాన్ని సంస్థ నేషనల్ చైర్మన్ డాక్టర్ సాయి రమేష్ చేతుల మీదగా అందుకున్నారు. ఈ సందర్భంగా సంతోష్ మాట్లా డుతూ ప్రజల్లో వినియోగదారుల సమస్యల పట్ల అవగాహన కల్పించేందుకు తన వంతు కృషి చేస్తానని అన్నారు. తనకు జిల్లా కార్యవర్గ ఉపాధ్యక్షునిగా ఎంపిక చేసిన నేషనల్ చైర్మన్ డాక్టర్ సాయిరమేష్, ఏపీ స్టేట్ చైర్మన్ శ్రీనివాస్ యాదవ్, సౌత్ చైర్మన్ దాడి సత్యనారాయణలకు కృతజ్ఞతలు తెలిపారు.

వ్యాపార నైపుణ్యాలపై విద్యార్థులకు అవగాహన

విశాలాంధ్ర - నరసన్నపేట : స్థానిక ప్రభుత్వ డిగ్రీ, పి.జి కళాశాలలో బుధవారం వ్యాపార నైపుణ్యాలపై, ఖాతాదారులతో సంబంధాలు, నూతన ఉద్యోగాల కల్పనపై విద్యార్థులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. కళాశాలకు చెందిన కెరీర్ గైడెన్స్ సెల్, కన్సూమర్స్ క్లబ్ సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమం హిందూస్థాన్, కోకాకోలా బెవరేజెస్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. కళాశాల ప్రిన్సిపాల్, డా.పి.లత అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో కంపెనీలకు చెందిన ట్రైనీ, పి.పృథ్వీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ సేల్స్ మార్కెటింగ్ నుందు అభిరుచి గల విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కెరీర్ గైడెన్స్ సెల్, కోఆర్డినేటర్, పి.శ్రీవిద్య, కన్సూమర్ క్లబ్ కోఆర్డినేటర్, పల్లవి, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆగని అగ్ని జ్వాలలు..

విశాలాంధ్ర - మందస : మండలం.. రిజర్వు ఫారెస్ట్ ప్రాంతంలో సంభవించిన అగ్ని ప్రమాదంతో రక్షిత అటవీ ప్రాంతంలో వున్న విలువైన కలప, ఔషద వనరులు, వన్యప్రాణులు మంటల్లో చిక్కుకొని కాలి బూడిద అవుతున్నాయి.. మంగళవారం ఉదయం నుండి అటవీ ప్రాంతం లో చెలరేగిన మంటలు కొనసాగుతున్నాయి.. మొద టగా మంగళవారం చీపి అటవీ ప్రాంతం లో అగ్ని కీలలు చెలరేగగా, బుధవారం మండల కేంద్రానికి దగ్గరగా వున్న రుక్కి పర్వత ప్రాంతం కి వ్యా పించాయి. మంటల్ని అదుపులోకి తెచ్చేందుకు ఎటు వంటి ప్రయత్నాలు జరగడం లేదు. అటవీ శాఖ అధికారులు ఈ ప్రమాదం పై కనీసం స్పందించ లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. అంతే కాక సదరు అధికారులు కనీసం కన్నెత్తి చూడక పోవటం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్త పరు స్తున్నారు. దీని బట్టి చూస్తే ఆ శాఖ పని తీరు అర్థ మౌతోందని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

రోడ్డు పనులు ప్రారంభానికి శంకుస్థాపన

విశాలాంధ్ర - ఆమదాలవలస : ఆమదాలవలస మండల పరిధి ఎస్ ఆర్ సి పేట పంచాయతీ లోనే ఈసర్ల పేట రహదారి వీటి రోడ్డు నిర్మాణానికి పొందూరు మాజీ పిఎసిఎస్ అధ్య క్షులు కూన వెంకట సత్యనారాయణ పనులు ప్రారంభానికి బుధవారం శంకుస్థాపన చేశారు. టిడిపి నాయకుల ఆధ్వర్యంలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ పథకం ద్వారా 69 లక్షల రూపాయలు నిధు లతో పనులను చేపట్టేందుకు శంకుస్థాపన జరి గింది. స్థానిక సర్పంచ్ బొడ్డేపల్లి గౌరీపతి తదిత రులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

వినోద్ కుమార్‌కు గేట్‌లో 28వ ర్యాంకు

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : శ్రీకాకుళం ప్రభుత్వ పాలి టెక్నిక్ కళాశాల పూర్వ విద్యార్థి కొన్న వినోద్ కు మార్ బుధవారం విడుదల చేసిన గేట్ ఫలి తాల్లో జాతీయ స్థాయిలో 28వ ర్యాంకు సాధిం చాడు. సంత బొమ్మాళికి చెందిన ఈయన 2012-15 విద్యా సంవత్సరంలో శ్రీకాకుళం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఈఈఈ విభాగంలో డిప్లమో పూర్తిచేసి, టెక్కలి ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ పూర్తిచేశారు. అనంతరం హెచ్సీఎల్, ఎస్ఎస్ఈలో రెండు ప్రభుత్వ కొలు వులు సాధించి అధ్యాపక వృత్తిపై ఆసక్తితో వాటిని విడిచి పెట్టారు. ప్రస్తుతం విశాఖ పట్నం జిల్లా భీమిలి ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో ఈఈఈ విభాగంలో అధ్యాపకుడిగా పని చేస్తున్నారు.